విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం 5
శ్రీ సత్యసాయి
గురువారం 26 జూన్ 2025

# ఉపాధ్యాయ బదిలీలలో అక్రమార్కులకు కొమ్ముకాసిన విద్యాశాఖ అధికారి

అనంతపురం, జూన్ 25 (అనంత ప్రభ)

అనంతపురంవిద్య శాఖ లో రోజు రోజు కు పెరుగుతున్న అవినీతి పైన ఈరోజు కొన్ని కులా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ ముందే ఈ జిల్లాలలో ఉపాధ్యాయ బదిలీ లో జరుగుతున్న అక్రమాలపైన కలెక్టర్ వినోద్ కుమార్ కు వివరాలు అందజేశారు. ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఉపాధ్యాయ బదిలీలయందు అనంతపురం జిల్లాలో కొంతమంది ఉపాధ్యాయులు ఇచ్చిన సమాచారం మేరకు ఆన్లైన్ ద్వారా కొన్ని పాయింట్లు ఎక్కువ పడడం జరిగింది. అలాగే పౌజ్ పాయింట్స్లో కూడా తప్పిదాలు తప్పిదాలు జరిగాయి. మరికొన్ని పోస్టు లేని చోట ఎక్కువ పోస్ట్స్ ఉన్నట్లుగా చూపించడం కూడా వలన సాంకేతిక తప్పిదాలు జరిగాయి. దీనిని అదునుగా భావించి జిల్లా విద్యాశాఖలోని సిబ్బంది మరియు కొంతమంది విలేకరులు కలిసి వారిని బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులకు వసూలకు పాల్పడుతున్నారు.

తమరు తప్పు చేసిన ఉపాధ్యాయులను గుర్తించి తగు చర్యలు తీసుకున్న యెడల వారికి బ్లాక్మెయిలింగ్ సమస్య ఉండదని మా అభిప్రాయం.

ముఖ్యంగా స్టేషన్ పాయింట్లు విషయంలో గరిష్టంగా ఇరువై నాలుగు పాయింట్లకు (3%తీస% క్యాటగిరి) మించి ఉండకూడదు (8ఐ3=24) కానీ నాలుగు పాయింట్లకు మించి ఉపాధ్యాయులకు వేయడంలో అంతపురం విద్యాశాఖ మాత్రమే సాధ్యం కానీ సగానికి పైగా ఇరువై ఏడు నుండి ముప్పై పాయింట్లు ఏ విధంగా వచ్చాయి

1) ఈ ప్రస్తుత ట్రాన్స్ఫర్ ల లో 24 స్టేషన్ పాయింట్లు చొప్పున చాలా మందికి వచ్చాయి ఇలాంటి వారు ఉమ్మడి జిల్లాలో కుప్పలు తిప్పలుగా ఉన్నారు

2) ఒక ఎస్జీటీ ( తెలుగు) లోనే యాబై నాలుగు మంది పైగా స్టేషన్ సీనియారిటీ పాయింట్స్ వేసుకోవడం జరిగింది ఇది ఎలా సాధ్యం

3) రిపోర్ట్స్ మెంట్ గురైన ఉపాధ్యాయులు ఇరువై నాలుగు పాయింట్లు వచ్చే అవకాశం లేదు కానీ వారికి ఇరువై నాలుగు పాయింట్లు వేయడంలో అనంతపురం జిల్లా విద్యాశాఖకు మాత్రమే సాధ్యమైది



నోట్:–

1) ఒకసారి అపాయింట్మెంట్ గురి అయితే ఐదు పాయింట్లు

2) రెండుసార్లు రి అపాస్మెంట్ గురి అయితే ఏడు పాయింట్లు ఇవ్వడం జరిగింది ఇక్కడ స్టేషన్ పాయింట్లు వేసుకోవడానికి వీల్లేదు

కొంతమంది ఈ రెండింటిని మరిచి ఎక్కువ అక్రమంగా ఎవరో ఏం చేయగలరు అనే దిమాతో ఎక్కువ పాయింట్లు వీరిపై విచారణ జరిపి వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాము

నిబంధనలకు విరుద్ధంగా టీచర్లు ఎక్కువ పాయింట్లు వేసుకుంటే వీటిని పరిశీలించాల్సిన ఎంఈఓ గారు డీఈవో గారు నిద్రావస్థలో మునిగిపోయి రూల్స్ కు, నిబంధనలను గాలికి వదిలేయడం జరిగింది...! లేదా వారికి అందవలసిన ముడుపులతో చూసి చూడనట్టుగా వ్యవహరించారా!

ఇక స్పౌజ్ విషయానికి వస్తే

– స్పోస్ విషయంలో కమిషనర్ గారి ఆదేశాలను సైతం తుంగలో తొక్కి వారికి కావలసిన వారికి అయినవారికి ఆకులో కాని వారికి కంచంలో అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు అనంతపురం విద్యాశాఖ.

స్పోస్ విషయంలో కొందరికైతే స్పోస్ పనిచేస్తున్న పాఠశాలలో ఖాళీ ఉంటే భాగస్వామిని కూడా అక్కడే ఉంచారు

కానీ కొంతమంది కాసులకు కక్కుతితో విద్యాశాఖ వారే వారికి కావలసిన వారికి పనిచేస్తున్న పాఠశాల కాకుండా వారికి కావలసిన పాఠశాలను అలర్ట్ చేయడం జరిగింది. దీన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, కుల సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ విద్యాశాఖకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు

ఉదాహరణకు

– పుట్లూరు మండలం కడవకల్లు లో మాస్ టీచర్ గా పని చేస్తున్నటువంటి ఒక ఉపాధ్యాయుడు పీఎస్ హెచ్ఎం గా పెద్దపప్పూరు మండలం వెళ్లడం జరిగింది . ఆయన స్పావ్ సర్టిఫికేట్ కడవకల్లో చూపించి ఆమెను పుట్లూరు మండలానికి తీసుకెళ్లడం జరిగింది

– గార్లదిన్నె మండలంలో పనిచేస్తున్న ఓ టీచర్ భార్య కూడా నిబంధనలకు విరుద్ధంగా నార్పల మండలానికి వెళ్లారు కానీ ఆమె భర్త కర్నూలు జిల్లా కేంద్రంలో పనిచేస్తూ ఉన్నారు జిల్లా సరిహద్దుల్లో ఉన్న మండలాలు ఆమె తీసుకోవాలి కానీ అనంతపురం ఆఫ్ చేయడం జరిగింది బదిలీ అయ్యారు కానీ ఆమె భర్త చిలమత్తూరు మండలం సోమలగుట్ట జడ్పీహెచ్ఎస్ స్కూల్లో వి ఎస్ అసిస్టెంట్గా పనిచేస్తున్నారు

– ఎస్జీటీగా పనిచేస్తున్నటువంటి పద్మజాస్ స్పోస్ వినియోగించి సీకేపల్లి మండల కేంద్రానికి ఎంపీపీ ఎస్ కు ఆఫ్ చేయడం జరిగింది కానీ ఆమె భర్త చల్లా శంకరయ్య ధర్మవరం పట్టణం సంజీవ్ కాలనీ మున్సిపల్ హైస్కూల్లో పనిచేస్తున్నారు ధర్మవరం పరిధిలో తీసుకోవాలి కానీ ఆమె సికేపల్లికి వెళ్లడం జరిగింది

– జి సుధాకర్ స్పౌజ్ వినియోగించి ధర్మవరం మండలం పోతుల కుంట జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో ఆఫ్ చేయడం జరిగింది కానీ ఆమె భార్య ఎంఈఓ గా కర్నూలు జిల్లా ప్యాపిలి లో పనిచేస్తున్నారు

– ఎస్.జీ.టి. పవన్ కుమార్ మండలం నాగులూరు ఎంపీపీ ఎస్ ఆఫ్ చేయడం జరిగింది కానీ వారి భార్య ఎస్ జి టి కె నర్మదా పెద్దపప్పూర్ లో పనిచేస్తున్నారు

## ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ స్వగృహంలో తెదేపా మండల కన్వీనర్ కు ఘన సన్మానం

ఆత్మకూరు, జూన్ 25 (అనంత ప్రభ )

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు మండల కన్వీనర్ గా బోయ గంతి శ్రీనివాసులు రెండవసారి ఎన్నిక కావడంతో గురువారం రోజున అనంతపురంలోని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ వారి స్వగృహంలో మండల తెదేపా నాయకులు, స్థానిక తెదేపా నాయకులు,ముట్టాల గ్రామ ప్రజలు మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసుల సన్మాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులకు పూలహారాలు, శాలువా లు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లను పంచి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ ముట్టాల గ్రామానికి చెందిన బోయ గంతి శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీలో నాటి నుండి నేటి వరకు ఆత్మకూరు మండలంలో తెదేపా పార్టీ లో ఎంతో నిబద్ధతగా ప్రజలకు సేవను అందిస్తూ అంకితభావంతో తెదేపా సేవలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకు వెళ్తూ ప్రజల మన్ననలు పొందిన నాయకుడిగా అంచులంచలగా ఎదుగుతూ ప్రజలందరికీ ఆదర్శంగా నిలవడంతో తెదేపా అధిష్టానం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్ గుర్తించి



రెండోసారి తెదేపా మండల కన్వీనర్ గా నియమించినందుకు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కు ధర్మవరం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మరియు స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఖాళీగా ఉన్న ఆశా వర్కర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి.డాక్టర్ ఉషారాణి

కూడేరు, జూన్ 25 (అనంత ప్రభ)

కూడేరు మండల వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనుబంధంగా ఉన్నటువంటి విలేజ్ క్లినిక్, వెల్నెస్ సెంటర్ ఆయుష్మాన్ భారత్ నందు ఖాళీగా ఉన్నటువంటి ఆశా వర్కర్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే మహిళలు అభ్యర్థి సంబంధిత గ్రామ వార్డులలో నివసిస్తూ 25 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల లోపు వివాహితులై ఉండాలి. వితంతువులు, విడాకులు పొందిన భర్త నుండి విడిపోయిన లేదా నిరాశ్రయులైన మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. తెలుగు బాగా చదవడం రాయడం వచ్చి ఉండాలి. ఆరోగ్యం , సంక్షేమం పారిశుధ్యం, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం వంటి సమస్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. దరఖాస్తు చేసుకునే మహిళ అభ్యర్థులు కచ్చితంగా స్థానికులై వివాహమై 10 వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉషారాణి తెలియజేశారు. మొత్తం 2 పోస్టులు కూడేరు సచివాలయం–1 నందు 1 పోస్ట్, గోటుకూరు సచివాలయం పరిధిలో బ్రాహ్మణపల్లి –1 లో 1 మొత్తం 2 పోస్టులు ఖాళీగా ఉన్నాయని డాక్టర్ ఉషారాణి తెలియజేశారు. దరఖాస్తు తో పాటు అందజేయాల్సిన పత్రాలు నివాస ధ్రువీకరణ పత్రం తాసిల్దార్ జారీ



చేయబడిన నివాస ధ్రువీకరణ పత్రం , బిపిఎల్ కార్డు, ఓటర్ కార్డ్, ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్ పదవ తరగతి సర్టిఫికెట్ కాఫీ, వైవాహిక స్థితి, వితంతువు అయినట్లయితే విడాకుల పొందిన భర్త నుండి విడిపోయిన నిరాశ్రయుడైనట్లయితే వైవాహిక స్థితి కి సొంత డిక్లరేషన్ అప్లికేషన్ తో జత చేయవలెను. పై రెండు సచివాలయం పరిధిలో ఉన్న వారు మాత్రమే ఆశా అప్లికేషన్ 25.06.2025 తేదీ నుండి 30.06. 2025 వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు ఇవ్వాలి

## గ్రామ పంచాయితీ మహిళా సర్పంచులకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమం

అనంతపురం, జూన్ 25 (అనంత ప్రభ)

స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని డి.పి.ఆర్.సి భవనం నందు"స్థానిక పాలనలో మహిళా సాధికారత గ్రామీణాభివృద్ధి దిశగా మార్పు" నేపధ్యంతో గ్రామ పంచాయితీ మహిళా సర్పంచులకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మెదటగా జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడుతూ మహాత్మాగాంధీ గారు గ్రామాలే దేశ పట్టు కొమ్మలు అని చెప్పారు, మరి అలాంటి గ్రామ పంచాయితీలకు ప్రథమ పౌరునిగా, గ్రామ పంచాయుతీ అధ్యక్షులుగా ప్రజల చేత ప్రజాస్వామికంగా ఎన్నికైన సర్పంచుల పాత్ర చాలా కీలకం, అలాంటి సర్పంచులలో మహిళలకు రాజ్యాంగ పరంగా సమాన అవకాశాలు కల్పించడం, అలాంటి అవకాశాలని ఈ రోజు అన్ని రంగాలలో మహిళలు అందిపుచ్చుకోవడం మరి ముఖ్యంగా రాజకీయ రంగంలో ఇంతమంది ప్రజా ప్రతినిధులుగా, తమ గ్రామాన్ని, మండలాన్ని మరియు జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తూ, అభివృద్ధికి తమవంతు కృషి చేయడం ఒక



మహిళగా చాలా గర్వపడుతున్నాను. మరి ఈ వ్యవస్థ మనకు అందించిన అవకాశాన్ని ప్రతి ఒక్క సర్పంచు సద్వినియోగం చేసుకుని, ఎవరికీ అందించిన విధులను, నిధులను గ్రామ అభివృద్ధి కి సమర్ధవంతంగా వినియోగించుకుని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను పొందాలని తెలియజేస్తూ, అలాగే ప్రతి ఒక్కరూ వారి సంభందిత గ్రామ పంచాయితీ పరిధులలో మొక్కలను నాటి, నాటించి వాటిని సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ జి.శివశంకర్ గారు, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ వెంకట సుబ్బయ్య గారు, జిల్లా పంచాయితీ అధికారి శ్రీ నాగరాజు గారు మరియు డిప్యూటి యం.పి.డి.ఓ లు మహిళా సర్పంచులు మరియు అధికారులు పాల్గొనారు

## ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం

కూడేరు, జూన్ 25 (అనంతప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు బుధవారం రోజున అధికారులు ఉపాధి హామీ సిబ్బందికి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుళ్లాయి స్వామి, ఏపీవో పోలేరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి వారి మాట్లాడుతూ కూడేరు మండలానికి ప్రతి దినము 2800 మంది వేతనదారులకు ఉపాధి పనులుకల్పించవలసి ఉండగా 831 మందికి మాత్రమే పనులను కల్పించడం జరుగుతున్నదని. ఉపాధి పని కూలీలను సంఖ్యను పెంచాలని,లేనియెడల సదరు సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని సిబ్బందికి హెచ్చరించారు, అదేవిధంగా ఫారం పాండ్ పనులకు అధిక ప్రాధన్యతను ఇవ్వాలని, కొత్త పండ్ల తోటల పెంపకం



కొరకు రైతుల వద్ద నుండి దరఖాస్తులు తీసుకోవాలని, హౌసింగ్ 90రోజుల పనిదినాలు పెంచాలని, సోక్ పిట్స్, పశువుల షెడ్ లు,పశువుల నీటి తొట్టెల నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పోలేరయ్య, ఈసీ రాజేష్, కుమార్,సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్స్ క్షేత్ర సహాయకులు ఫీల్డ్ అసిస్టెంట్లు. పాల్గొన్నారు

AP 4PG 26 06 2025 THURSDAY qxp_Layout 1 26-06-2025 05:32 AM Page 2



## సీనియర్ కార్యకర్తకు నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని, సీనియర్ నాయకులు



అనంతపురం, జూన్ 25 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం కామక్కపల్లి గ్రామానికి చెందిన టీడీపీ మాజీ ఎంపీటీసీ చంద్ర మాతృమూర్తి టీడీపీ సీనియర్ నాయకురాలు మారెక్క (80) మృతి విషయం తెలుసుకుని గ్రామానికి వెళ్లి ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, టీడీపీ సీనియర్ నాయకులు మోరెపల్లి చౌలం మల్లికార్జున, పాపంపల్లి రామాంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ వెంకటేషులు, మార్కెట్ యార్డు చైర్మన్ భర్త గోళ్ళ రమేష్, స్థానిక టీడీపీ నాయకులు..

## 8 మంది పేకాటరాయుళ్లు అరెస్ట్ రూ.74,500/- నగదు స్వాధీనం ...0




అనంతపురం, జూన్ 25 (అనంత ప్రభ)

గుంతకల్లు పట్టణంలో పేకాట స్థావరంపై పోలీసులు ఈరోజు దాడులు నిర్వహించారు. గుంతకల్లు పట్టణం ప్రశాంతినగర్ పేకాట ఆడుతున్నట్లు ఒన్ టౌన్ సి.ఐ మనోహర్ కు సమాచారం అందింది. గుంతకల్లు డీఎస్పి ఏ శ్రీనివాస్ పర్యవేక్షణలో సి.ఐ మనోహర్ ఆధ్వర్యంలో పోలీసు బృందం దాడులు నిర్వహించి 08 మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసి వారి నుండీ రూ. 74,500/- నగదు స్వాధీనం చేసుకున్నారు

## బీసీ విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శిగా కే. మధు నియామకం



ఉరవకొండ టౌన్ జూన్ 25 (అనంతప్రభ)

ఉరవకొండ లో జరిగినటువంటి బీసీ విద్యార్థి ఫెడరేషన్ 12 వ మహాసభలలో రాష్ట్ర అధ్యక్షులు సాకినరేష్ పాల్గొన్నారు.

సాకే నరేష్ మాట్లాడుతూ కార్పొరేటు ప్రైవేట్ విద్యాసంస్థల్లో దోపిడీ అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిరుద్యోగ భృతి అమలు చేయాలని ప్రైవేట్ స్కూళ్లలో పుస్తకాలు దోపిడీని అరికట్టాలని తెలియజేస్తూ నూతన కార్యదర్శులు ఎన్నికైన కె.మధు విద్యార్థుల కోసం రాజలేని పోరాటం చేయాలని తెలియజేశారు.నూతన జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులకు జిల్లా నూతన కార్యదర్శి కికృతజ్ఞతలు తెలియజేశారు.

## మరుట్ల-1 లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించిన వ్యవసాయ అధికారులు



కూడేరు, జూన్ 25 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని మరుట్ల-1 లో మండల వ్యవసాయ అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖరీఫ్ లో ఆముదం తదితర పంటల సాగు విధానలు మరియు చీడపీడల నివారణ గురించి తెలియజేసారు. సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం వలన అధికంగా దిగుబడి సాధించవచ్చు అని తెలియజేసారు. రైతు లింగమయ్య పొలంలో ఆముదం పంటను పరిశీలించారు. రైతులు సాగు చేసిన పంటలకు వేరుశనగ, టమోటా,కంది, బత్తాయిలకు వాతావరణ బీమా ప్రీమియం జులై 15 లోపు చెలించనచో ఏదైనా ప్రకృతి వైపరీత్యాల వలన పంట నష్టం జరిగితే బీమా వర్తిస్తుంది అని తెలియజేసారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శుభకర్, ఏ ఈ ఓ రాఘవేంద్ర, విఏఏ నారాయణమ్మ, ప్రజాప్రతినిధులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం



కూడేరు, జూన్ 25 (అనంతప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు బుధవారం రోజున అధికారులు ఉపాధి హామీ సిబ్బందికి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుళ్లాయి స్వామి, ఏపీవో పోలేరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి వారి మాట్లాడుతూ కూడేరు మండలానికి ప్రతి దినము 2800 మంది వేతనదారులకు ఉపాధి పనులుకల్పించవలసి ఉండగా 831 మందికి మాత్రమే పనులను కల్పించడం జరుగుతున్నదని. ఉపాధి పని కూలీలను సంఖ్యను పెంచాలని,లేనియెడల సదరు సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని సిబ్బందికి హెచ్చరించారు, అదేవిధంగా ఫారం పాండ్ పనులకు అధిక ప్రాధన్యతను ఇవ్వాలని, కొత్త పండ్ల తోటల పెంపకం కొరకు రైతుల వద్ద నుండి దరఖాస్తులు తీసుకోవాలని, హౌసింగ్ 90రోజుల పనిదినాలు పెంచాలని, సోక్ పిట్స్, పశువుల షేడ్ లు,పశువుల నీటి తొట్టెల నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పోలేరయ్య, ఈసీ రాజేష్, కుమార్,సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్స్ క్షేత్ర సహాయకులు ఫీల్డ్ అసిస్టెంట్లు. పాల్గొన్నారు

## అనారోగ్యంతో అంగన్వాడి ఆయా సరోజమ్మ మృతి

- సరోజమ్మ మృతదేహానికి నివాళులర్పించిన సిడిపిఓ
- సరోజమ్మ కుటుంబ సభ్యులకు 15000 ఆర్థిక సాయం అందించిన సిడిపిఓ అనురాధ



- సరోజమ్మ మృతదేహానికి నివాళులర్పించిన సిడిపిఓ
- సరోజమ్మ కుటుంబ సభ్యులకు 15000 ఆర్థిక సాయం అందించిన సిడిపిఓ అనురాధ

అనంత, జూన్ 25 (అనంత ప్రభ)

అనంతపూర్ అర్బన్ ప్రాజెక్టులోని నేతాజీ కాలనీ అంగన్వాడి ఆయా సరోజమ్మ కు గత కొద్దిరోజులుగా ఆరోగ్యం బాగ లేక బుధవారం రోజున మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న సిడిపిఓ అనురాధ పరామర్శించి మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం సిడిపిఓ అనురాధ వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు మట్టి ఖర్చుల కోసం15000 రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అదేవిధంగా అంగన్వాడి టీచర్ నిర్మల ప్రీస్కూల్ తల్లిదండ్రులు7000 ఆయా కూతురికి ఆర్థిక సహాయం అందజేసినారు

## చర్చకు రమ్మంటే పోలీసుల ద్వారా అడ్డుకున్నారు

అనంతపురం, జూన్ 25 (అనంతప్రభ)

మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నాయకుడు పల్లె రఘునాథ్ రెడ్డి పై వస్తున్న ఆరోపణలు, అలాగే ముదుగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ మీద వస్తున్న ఆరోపణల మీద చర్చా వేదికకు ప్రజా సంఘాలు పిలుపునివ్వగా.. దీనిని పోలీసులు భగ్నం చేశారు. ఎస్సీ జన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దాసుగాని కుళ్లాయప్ప అంబేద్కర్ విగ్రహం వేదికగా చర్చకు పిలుపునిచ్చారు. అయితే ఆర్.అండ్.బి అతిథి గృహం నుంచి ఆయన అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో స్వల్ప ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఈ సందర్భంగా దాసుగాని కుళ్లాయప్ప మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చర్చకు రమ్మంటే పోలీసుల ద్వారా అడ్డుకుంటారా అంటూ ఫైర్ అయ్యారు. మీలో నిజాయితీ ఉంటే ఎందుకు పోలీసుల ద్వారా అడ్డుకుంటున్నారని నిలదీశారు. మాకు పోలీస్ స్టేషన్లు, కేసులు కొత్త కాదని.. ఇలాంటి వాటిని కచ్చితంగా ఎదుర్కొంటామన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని కుళ్లాయప్ప స్పష్టం చేశారు. తాము ఎక్కడా శాంతి భద్రతలకు విగాథం కలగకుండా శాంతియుత వాతావరణం లో చర్చా వేదిక ద్వారా సమస్యను పరిష్కరించుకుందామని పిలుపునిచ్చామని.. కానీ పోలీసులు ఇలా అరెస్టు చేయడం సరైంది కాదని కుళ్లాయప్ప అన్నారు. భవిష్యత్తులో కూడా పల్లె రఘునాథ్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీలపై చేస్తున్న దురాఘతాల మీద తమ పోరాటం కొనసాగుతుందన్నారు...

## ట్రిబుల్ఐటీ కి గాయత్రి వైష్ణవి ఎంపిక.



ఉరవకొండ, జూన్ 25 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణానికి చెందిన గాజుల శ్రీనివాసులు కుమార్తె,గాయత్రి వైష్ణవి ఇడుపులపాయి ఐటి కి ఎంపిక అయ్యారు. మండలంలోని చిన్న ముస్తూర్ మోడల్ స్కూల్ నందు బాలికలలో ప్రథమంగా ఉత్తీర్ణ అయ్యారు. పదవ తరగతి పరీక్షల్లో 582 మార్కులు సాధించింది. ఇడుపులపాయి ట్రిబుల్ ఎంపీ కావడంతో తల్లిదండ్రులు, బంధువులు శ్రేయోభిలాషులు సంతోషా వ్యక్తం చేస్తున్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, సాయి ట్యుటోరియల్ అధ్యాపకులు రామ్ సాయి హర్షం వ్యక్తం చేశారు.

## ఆర్థిక శాఖ మంత్రిని కలిసిన టిడిపి నాయకులు



ఉరవకొండ, జూన్ 25 (అనంత ప్రభ)

విజయవాడలోని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవను మర్యాద పూర్వకంగా కలిసిన ఉరవకొండ టీడీపీ సీనియర్ నాయకుడు లాయర్ సీనప్ప కుమారుడు రాజా దుష్యంతు బుధవారం కలిసారు. సొంత పనిపై విజయవాడకు వెళ్లిన ఉరవకొండ టిడిపి నాయకులు మంత్రి చాంబర్లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చురుకుగా సాగుతున్న సభ్యత్వం నమోదు



ఉరవకొండ టౌన్, జూన్ 25 ( అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణం లోని ఎస్ కె ప్రభుత్వ పాఠశాల లో రెండో రోజు బుధవారం అల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏ. ఐ. ఎస్. ఏ )ఆధ్వర్యంలో ఉరవకొండ నియోజకవర్గ కన్వీనర్ భీమేష్ సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో( ఏ. ఐ. ఎస్. ఏ) నాయకులు అభి, ఎర్రిస్వామి, కుళ్లాయి స్వామి, ఉపేంద్ర, వంశీ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.. యూకేడి ఫోటో రైట్ అప్: విద్యార్థులతో సభ్యత్వం చేసుకుంటున్నా విద్యార సంఘం నాయకులు

## అమ్మాయి కనిపించడం లేదు



అనంతపురం, జూన్ 25 (అనంతప్రభ)

పై ఫోటోలో ఉన్న అమ్మాయి పేరు డబ్బు గొట్టు లక్ష్మి వయసు 22 సంవత్సరాలు తండ్రి కొండయ్య శ్రీనివాస్ నగర్ అనంతపురం టౌన్ కు చెందిన ఈ అమ్మాయి బీటెక్ కంప్లీట్ చేసి తదుపరి కోర్సుల కోసం బెంగళూరుకు పోతానని చెప్పి ఇంటిలో నుండి 20.06.2025వ తేదీ బయలుదేరి వెళ్లినది, ఈ అమ్మాయి ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చినందున అనుమానంతో తల్లిదండ్రులు బెంగళూరుకు పోయి విచారించుకొనగా ఈ అమ్మాయి బెంగళూరుకు పోలేదని ఎక్కడ ఉన్నదో తెలియరాలేదని, అమ్మాయి కనిపించడం లేదని రాబడిన ఫిర్యాదు. పై అమ్మాయికి గురించి ఏమైనా సమాచారం తెలిసిన యెడల ఈ కింది నెంబర్లకు తెలియజేయగలరు. అనంతపురం మూడవ పట్టణ పోలీసులు









## ఈ లడ్డూ రోజుకోకటి తిన్నారంటే మీ సమస్యలన్నీ దూరం

మహిళలు ఆలివ్ విత్తనాలు ఎందుకు తినాలి?

ఆలివ్ గింజల్లో ఫైబర్, ప్రోటీన్ పుష్కలంగా ఉంటాయి. గ్రెలిన్ అని పిలిచే ఆకలి హార్మోన్లను అణచివేసేందుకు సహాయపడతాయి. సంతృప్తిని కలిగిస్తాయి. ఈ విత్తనఆలౌ తీసుకోవడం వల్ల జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. జీవక్రియ, మలబద్ధకం సమస్యకి చికిత్సలో సహాయపడతాయి. ఆలివ్ విత్తనాలు తీసుకుంటే మహిళల ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి.

ఆలివ్ లడ్డూలు


మహిళలు ప్రతిరోజు ఒక ఆలివ్ విత్తనాలతో చేసిన లడ్డూ తింటే మంచిది. రక్తహీనత సమస్య నుంచి బయట పడొచ్చు. ఈ లడ్డుని ఇంట్లోనే చాలా సులభంగా తయారు చేసుకోవచ్చు.

కావాల్సిన పదార్థాలు, ఆలివ్ విత్తనాలు- ఒక కప్పు
తురిమిన కొబ్బరి- అరకప్పు, యాలకుల పొడి- అర టీ స్పూన్
బెల్లం పొడి- పావు టీ స్పూన్, బాదం రేకులు- జీడిపప్పు- అర కప్పు

తయారీ విధానం

ఆలివ్ విత్తనాలు నీటిలో బాగా నానబెట్టుకోవాలి. తర్వాత ఒక పాన్ తీసుకుని అందులో నానబెట్టిన ఆలివ్ గింజలు, బెల్లం, కొబ్బరి వేసి బాగా కలపాలి. మీడియం మంట మీద వాటిని ఉడికించుకోవాలి. అందులో తరిగి పెట్టుకన్న జీడిపప్పు, బాదం వేసుకుని కలుపుకోవాలి. చల్లారిన తర్వాత లడ్డూలు మాదిరిగా చిన్న చిన్న ఉండలు చేసుకోవాలి. అంతే చాలా సింపుల్ టేస్టీ గా ఉండే ఆలివ్ విత్తనాల లడ్డూలు రెడీ అయిపోయినట్టే. వీటిని ఒక గాలి చొరబడని కంటైనర్ లో పెట్టుకుని ఫ్రిజ్ లో నిల్వ చేసుకోవచ్చు.

## క్యాబేజీ తింటే బరువు తగ్గుతారా? ఏ వేళలో తింటే మంచిది?



క్యాబేజీ అంటే చాలా మందికి నచ్చదు. కారణం దాని నుంచి వచ్చే పచ్చి వాసన. కానీ ఇది తినడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, కాంపౌండ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి క్యాన్సర్ కారకాలని నిరోధించి శుభ్రపరుస్తాయి. బరువు తగ్గడానికి సహాయం చేస్తుంది. జీర్ణవ్యవస్థకి సరిగా ఉండేలా చేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీరం కొలెస్ట్రాల్ స్థాయిలని తగ్గిస్తుంది.

బరువు తగ్గడంలో క్యాబేజీ ఎలా పని చేస్తుంది?

ఇందులో ఫైబర్, వాటర్ కంటెంట్ సమృద్ధిగా ఉంటుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. పొట్ట(గట్)ను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీవక్రియని మెరుగుపరిచి టాక్సిన్స్ ని బయటకి పంపేందుకు సహకరిస్తుంది. దీన్ని పులియబెట్టి తీసుకుంటే ప్రోబయోటిక్స్ ని పెంచుతుంది. ఇది గట్ ఆరోగ్యానికి మంచిది. ఒక కప్పు క్యాబేజీ తీసుకుంటే 33 కేలరీలు అందుతాయి. కొవ్వు అసలు ఉండదు. ఫైబర్ ఎక్కువగా ఉండటం పొట్ట ఎక్కువ సేపు నిండుగా ఉన్న అనుభూతి కలిగిస్తుంది. కొవ్వును రక్తంలో శోషించకుండా బయటకి తీస్తుంది. క్యాబేజీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. క్యాన్సర్ కణాల పురోగతిని నిరోధిస్తుంది.

ఎర్ర క్యాబేజీలోని యాంటీ ఆక్సిడెంట్లు ఆంథోసైనిన్లు ఏర్పడటాన్ని నెమ్మదిస్తాయి. ఇప్పటికే శరీరంలో ఉన్న క్యాన్సర్ కణాలని కూడా చంపుతుంది. క్యాబేజీలో ఉండే గ్లుటామైన్ అనే అమైనో యాసిడ్ బలమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ ఏంజెట్ గా పనిచేస్తుంది. విటమిన్ కె ఉండటం వల్ల మెదడు ఆరోగ్యానికి మంచిది. క్యాబేజీలో దాదాపు 20 రకాల ఫ్లేవనాయిడ్లు, 15 ఫినాల్స్ ఉన్నాయని పరిశోధకులు వెల్లడించారు. ఇది కార్డియో వాస్కులర్ ప్రమాదాలని తగ్గిస్తుంది. కాల్షియం, పొటాషియం రక్తపోటుని నియంత్రించడంలో సహాయపడతాయి.

ఈ ముప్పు కూడా ఉంటుంది జాగ్రత్త

క్యాబేజీ చల్లని వాతావరణంలో పెరుగుతుంది. సహజంగా పోషకాలని కోరుకునే మొక్క. బ్యాక్టీరియా, శిలీంధ్రాలు,ఇతర పరాన్నజీవులు ద్వారా సంక్రమణకి గురవుతుంది. అందుకే దీన్ని తీసుకునే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఆయుర్వేదం ప్రకారం క్యాబేజీ తీసుకోవడం వాత, పిత్త, కఫాల్లో మార్పులు తీసుకొస్తుంది. క్యాబేజీ చల్లని వాతావరణంలో పెరగడం వల్ల వాతాన్ని పెంచుతుంది. వాత తీవ్రతని తగ్గించడానికి ఆకుకూరలు మెత్తగా కోసి అందులో వేసుకుని తినొచ్చు. సుగంధ ద్రవ్యాలు, నూనెతో బాగా ఉడికించుకుని తీసుకోవచ్చు. శీతాకాలం, వసంతకాలంలో ఇది పిత్త, కఫ దోషాలని పెంచుతుంది. వాత సమస్య ఉన్న వాళ్ళు దీన్ని తింటే జీర్ణం కావడం కష్టం. వెనిగర్ తో పులియబెట్టి తీసుకుంటే మంచిది. థైరాయిడ్ హార్మోన్లు పనితీరుకి అంతరాయం కలిగిస్తుంది. హైపోథైరాయిడిజం ఉన్న వారు అసలు తినకపోవడమే మంచిది.

ఆరోగ్య ప్రయోజనాలు పొందటం కోసం క్యాబేజీ తక్కువగా తీసుకోవాలి. ఆకుకూరలు తినడం వల్ల పొట్ట ఉబ్బరం, పొత్తి కడుపు అసౌకర్యంగా ఉంటుంది. మితంగా తీసుకోవడం వల్ల వాతం పెరగకుండా ఉంటుంది. పిత్త సీజన్(సెప్టెంబర్-అక్టోబర్), కఫ సీజన్(మార్చి-ఏపిల్). ఈ సమయంలో పచ్చి క్యాబేజీ తీసుకోకుండా వండిన దాన్ని మాత్రమే తినాలి.